01ATP27F_01ATP27F.qxd 27-02-2024 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 28 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

మ్యుటేషన్ కోసం లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుపడ్డ ఆర్ఐ

ఏసిబికి పట్టుపడ్డ ఆర్ఐ క్రాంతికుమార్.

పామిడి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

అనుంపల్లి రైతు శేషాద్రి పొలాన్ని మ్యుటేషన్ చేయటానికి ఆయన నుండి ఆర్ఐ క్రాంతికుమార్ రూ.6 వేల లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుపడ్డారు. కర్నూల్ ఏసిబి డిఎస్పీ, అనంతపురం ఇన్‌చార్జ్ వెంకటాద్రి మాట్లాడుతూ అనుంపల్లి పొలం సర్వే నెంబర్ 340, 41లోని 7.5 ఎకరాల భూమిని రైతు శేషాద్రి అతని తమ్ముడికి ఒక్కొక్కరికి 3.50 ఎకరాల ప్రకారం మ్యుటేషన్ చేయటానికి ఆర్ఐ క్రాంతికుమార్ రూ.10 వేల లంచం డిమాండ్ చేయగా రూ.6 వేలు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్న సదరు రైతు సోమవారం జరిగిన విషయాన్ని ఏసిబి కార్యాలయం నందు ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. ఏసిబి డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు తాము మంగళవారం పామిడి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని మంగళవారం మద్యాన్నం రైతు నుండి రూ.6 వేల లంచం తీసుకుంటుండగా ఆర్ఐ క్రాంతికుమార్‌ను పట్టుకోవటం జరిగిందని తెలిపారు. ఆర్ఐ క్రాంతికుమార్ ఫిర్యాధుదారుని బార్య, సోదరి ధరఖాస్తులతో పాటు తన ఎడమ చేతితో కల్తీ కరెన్సీ నోట్లను అందుకుని కుడి చేతికి మార్చుకుని ప్యాంటు కుడివైపు జేబులో కల్తీ కరెన్సీ నోట్లను ఉంచుకోగా అతని రెండు చేతి వేళ్ళకు కెమికల్ వాష్‌లు, ప్యాంకు కుడివైపు జేబులో లోపలి లైనింగ్‌లు సానుకూల ఫలాతాలను ఇచ్చాయని తెలియజేశారు. ఇందుకు సంబందించి రికార్డులను పరిశీలిస్తున్నామని తదుపరి చర్యలు తీసకోవటం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

అనంతపురం టిడిపి ఎంపి అభ్యర్థిగా బి.కె.పార్థసారథి

- పుట్టపర్తి టిడిపి అభ్యర్థిగా పల్లె సింధూర.. ? - టిడిపి ఐవిఆర్ఎల్ సర్వేతో చర్చ

బి.కె.పార్థసారథి

పల్లె సింధూర,

అపర్ణారెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాజాగా గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఐవిఆర్ఎల్ సర్వే రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. టిడిపి అభ్యర్థుల ఎంపికలో భాగంగా వివిధ సర్వే నివేదికలతో పాటు తాజాగా ఐవిఆర్ఎల్ సర్వే తెలుగుదేశం అధిష్టాన వర్గం చేస్తుండడం చర్చనీయాంశంగా మారింది. అనంతపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా బి.కె.పార్థసారథి పేరును, పుట్టపర్తి శాసన సభా నియోజకవర్గం టిడిపి టికెట్‌ను పల్లె సింధూర పేరుపై ఐవిఆర్ఎల్ సర్వేను తెలుగుదేశం నిర్వహిస్తోంది. ఐవిఆర్ఎల్ సర్వేలో భాగంగా వీరి పేర్లు చెప్పి వీరు అభ్యర్థిగా అయితే బాగుంటుందనుకుంటే ఒకటి నొక్కండి, వద్దనుకుంటే నోటా నొక్కండి అంటూ ఫోన్ కాల్స్ సామాన్య జనానికి ఐవిఆర్ఎల్ సర్వేలో భాగంగా ఫోన్లు వస్తుండడం చర్చనీయాంశంగా మారింది. పెనుకొండ స్థానం టికెట్ కోసం మాజీ ఎంఎల్ఏ బి.కె.పార్థసారథి తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఐవిఆర్ఎల్ సర్వే వల్ల బి.కె.పార్థసారథికి అనంతపురం లోక్ సభ సీటు ఇచ్చే అవకాశం కనిపిస్తోందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. కురుబ సామాజికవర్గానికి చెందిన శంకర్ నారాయణకు అనంతపురం లోక్‌సభ వైసీపీ టికెట్ ఇచ్చిన నేపథ్యంలో అదే సామాజిక వర్గానికి చెందిన బి.కె.పార్థసారథిని అనంతపురం లోక్‌సభకు టిడిపి తరపున బరిలోకి దింపాలని టిడిపి ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా పుట్టపర్తి టిడిపి టికెట్‌ను తనకే ఇవ్వాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఇప్పటికే తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కోడలు పల్లె సింధూర లేదా కుమారుడు పల్లె వెంకట క్రిష్ణ కిషోర్‌కు తెలుగుదేశం టికెట్ ఇచ్చేందుకు అధిష్టానం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో పుట్టపర్తి స్థానానికి టిడిపి అభ్యర్థిగా పల్లె సింధూర అయితే ఎలా వుంటుందని ఐవిఆర్ఎల్ సర్వే చేయడం హాట్ టాపిక్‌గా మారింది. టిడిపి అభ్యర్థిగా పల్లె సింధూరను బరిలోకి దింపితే వైసీపీ అధిష్టాన వర్గం పుట్టపర్తి ఎంఎల్ఏ దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి అపర్ణారెడ్డిని వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దింపే అవకాశం కనిపిస్తోంది. దుద్దుకుంట అపర్ణారెడ్డి ప్రస్తుతం నల్లమాడ మండలంలో జోరుగా ప్రచారం సాగిస్తోంది.

తెలుగుదేశంలో బుజ్జగింపుల పర్వం

- నేతలతో చర్చిస్తున్న చంద్రబాబునాయుడు
- ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జెసి పవన్‌రెడ్డి బేటి
- ఆలం నరసనాయుడు, ముంటి మడుగు కేశవరెడ్డితో బాబు చర్చలు
- అందరూ పార్టీ కోసం పని చేయాల్సిందేనని చంద్రబాబు దిశ నిర్దేశం

ముంటిమడుగు కేశవరెడ్డి

ఆలం నరసానాయుడు

జెసి పవన్‌రెడ్డి

గుండుమల తిప్పేస్వామి

అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పార్టీలో అసంతృప్తితో ఉన్న నేతలను విజయవాడకు పిలిపించుకుని వారితో చర్చ జరిపి పార్టీ అభ్యర్థుల విజయానికి పని చేసి తీరాల్సిందేనంటూ చెబుతున్నారు. టికెట్లు రాలేదని అసంతృప్తితో ఉండకుండా పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పని చేస్తే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన గుర్తింపు ఇస్తామని నేతలకు చంద్రబాబు హితవు చెబుతున్నట్లు తెలిసింది. అనంతపురం జిల్లాకు సంబంధించి పలువురు టీడీపీ నేతలు విజయవాడలోని పార్టీ కార్యాలయానికి మంగళవారం పిలిపించుకుని సమాలోచనలు చేయడంతోపాటు పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పని చేయాలని, దిశ నిర్దేశం చేసినట్లు తెలియవచ్చింది. శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి, పెనుకొండ టిడిపి టికెట్ ఆశించాడు. టిడిపి అధికారంలోకి వస్తే పెనుకొండ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ఒక్కసారి అయినా మంత్రి కావాలని ఆశించారు. అయితే పెనుకొండ టికెట్‌ను సబితమ్మకు మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథి తీవ్ర నిరాశకు గురికాగా, ఆయన మద్దతు దారులు పెద్ద ఎత్తున నిరసన చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథిని సోమవారం పార్టీ కార్యాలయానికి పిలిపించుకుని టిడిపి అధినేత చంద్రబాబు బుజ్జగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం పెనుకొండ టిడిపి అభ్యర్థి సవితమ్మను విజయవాడకు రమ్మని టిడిపి కార్యాలయం నుంచి కబురు వచ్చిందని బికె మద్దతు దారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం రోజు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి మడకశిర టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అనంతపురం పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ పవన్‌రెడ్డి, శింగనమల నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు ఆలం నరస నాయుడు, ముంటిమడు గు కేశవరెడ్డిలు కలిసినట్లు జిల్లా కేంద్రానికి సమాచారం అందింది. అనంతపురం పార్లమెంట్ లేదా అనంతపురం అర్బన్ స్థానం నుంచి టిడిపి తరుపున పోటీ చేయాలని ఆశిస్తున్న జెసి పవన్‌రెడ్డి చంద్రబాబును కలియడంలో ఆంతర్యం ఏమిటని తెలియరావడం లేదు. పార్టీ అధినేత చంద్రబాబును జెసి పవన్‌రెడ్డి ఏం అడిగారు, ఏమి హామీ ఇచ్చారో తెలియాల్సి ఉంది. మడకశిర శాసనసభ స్థానంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్నల మధ్య వర్గ రాజకీయాలు చాలా కాలం నడుస్తూ వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈరన్న కుమారుడు డాక్టర్ సునీల్‌కు తెలుగుదేశం టికెట్‌ను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మద్దతు దారులు తీవ్ర నిరశనగకు దిగిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని పార్టీ కార్యాలయానికి పిలిపించుకుని టిడిపి అధినతే బుజ్జగించి పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పని చేయాలని సూచించినట్లు సమాచారం. పార్టీ అధికారంలోఎకి వచ్చిన తర్వాత తగిన గుర్తింపు ఇస్తానని తిప్పేస్వామికి చంద్రబాబు గట్టి హామీ ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఇదే విధంగా శింగనమల టిడిపి టికెట్ బండారు శ్రావణిశ్రీకి పార్టీ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో బండారు శ్రావణి వర్గం, టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, నరసనాయుడు మధ్య గ్రూపు తగాదాలు ఉంటూ వచ్చాయి. ఈ నేపథ్యంలో బండారు శ్రావణి గెలుపుకోసం పని చేయాలని పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీకు ప్రత్యేక గుర్తింపు ఇస్తానని ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిలకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సూచించినట్లు తెలియవచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత శింగనమల నియోజకవర్గంలో గ్రౌండ్ లెవెల్‌లో కూడా మీ మాట జరిగే విధంగా కార్యకర్తలందరికీ న్యాయం జరిగే విధంగా నేను చూసుకుంటానని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులకు హామీ ఇచ్చినట్లు తెలియవచ్చింది.

మానవత్వాన్ని మరిచిన ఉపాధ్యాయులు..!

- ఒకరి ప్రాణం కన్నా బయోమెట్రిక్ హాజరే ముఖ్యమనుకున్నారు - ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన అమానవీయ, హృదయ విదారక ఘటన

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

విద్యార్థులకు మంచి-చెడుకు మధ్యగల తేడాలను చెప్పి వారిని సరైన మార్గంలో నడిపించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు కొందరు ఎవరికేమైతే మాకేంటి మాకు మా ఉద్యోగం, జీతాలే ముఖ్యమని భావించి ఒక నిండు ప్రాణం గాలిలో కలిసిపోవడానికి కారణమైన ఘటన ఆలస్యంగా వెలులోకి వచ్చింది. ప్రతిరోజూ తమను జాగ్రత్తగా గమ్యస్థానానికి చేర్చే వాహనం డ్రైవర్‌కు వాహనం నడుపుతుండగానే గుండెపోటురాకా అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించాల్సిందిపోయి తాము సరైన సమయంలో బయోమెట్రిక్ హాజరు వేయడమే ముఖ్యమనుకున్న ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్లి హాజరువేసి ఆపై డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను చనిపోయాడని అక్కడి సిబ్బంది నిర్ధారించారు. ఉరవకొండ మండలంలో ఈనెల 24వ తేదీన జరిగిన ఈ అమానవీయ ఘటనపై సర్వత్రా చర్చ కొనసాగుతోంది. వివరాల్లోకి వెళితే...

ఉరవకొండ మండలంలోని ఒక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసే 8 మంది ఉపాధ్యాయులు ప్రతిరోజూ జిల్లా కేంద్రం నుండి వారు పనిచేసే పాఠశాలకు ప్రత్యేక వాహనంలో రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతిరోజూ మాదిరిగానే జిల్లా కేంద్రం నుండి సదరు వాహనం పాఠశాలకు బయలుదేరగా మార్గ మధ్యంలో సదరు వాహన డ్రైవర్‌కు గుండెపోటు రావడంతో అతను స్టీరింగ్‌పైనే కుప్పకూలిపోగా డ్రైవర్ సీటు పక్కనే కూర్చొని ఉన్న డ్రైవింగ్ తెలిసిన ఒక ఉపాధ్యాయుడు అప్రమత్తమై వాహనం ప్రమాదానికి గురికాకుండా నిలువరించారు. డ్రైవర్ గుండెనొప్పితో బాధపడుతుండగా అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించాలన్న ఆలోచన చేయకుండా అందులో ఉన్న ఉపాధ్యాయులు ఘటన జరిగిన ప్రదేశానికి దాదాపు 25 కిలోమీటర్ల దూరంలోవున్న తాము పనిచేసే పాఠశాలకు చేరుకొని అక్కడ బయోమెట్రిక్ హాజరువేసిన అనంతరం ఆ ప్రాంతంలోని ఒక పీహెచ్‌సీకు డ్రైవర్‌ను తీసుకెళ్లగా అక్కడ పరీక్షించిన వైద్య సిబ్బంది అతను అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. ఘటన జరిగిన ప్రదేశానికి ఐదారు కిలోమీటర్ల సమీపంలో ఆసుపత్రి అందుబాటులో ఉన్నా అక్కడి తీసుకెళ్లాలన్న ఆలోచన చేయకపోవడం విశేషం. మన కళ్లముందర ఎక్కడైనా ఏదైనా చిన్న ప్రమాదం జరిగినా, ఎవరికైనా వైద్య సాయం అవసరమైనా బాధితుడితో ఎలాంటి సంబంధం లేకపోయినా కూడా 108 అంబులెన్స్‌కు ఫోన్‌చేసి దగ్గరుండి ఆసుపత్రికి పంపడం మనం నిత్యం చూస్తూనే ఉంటాం. అయితే అందరూ విద్యావంతులై ఆపై పవిత్రమైన, సమాజంలో ఎంతో గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో వున్నవారు మనిషి ప్రాణాలు పోతున్నా పట్టించుకోకుండా ఒక మనిషి ప్రాణాలు కాపాడే అవకాశం ఉన్నా తమ ఉద్యోగం, జీతమే ముఖ్యమని స్వార్థంగా ఆలోచించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బయోమెట్రిక్ హాజరు వేయకుంటే ఆఫ్ డే సెలవు పడుతుంది అంతే గాని ఎలాంటి ఉపద్రవం ముంచుకురాదని ఉపాధ్యాయులు మానవీయంగా ఆలోచించి ఉంటే ఒక నిండు ప్రాణం నిలబడేదని అంటున్నారు. ఉపాధ్యాయుల స్వార్థం ఒక కుటుంబానికి పెద్దదిక్కును, ఆసరాను లేకుండా చేసిందని ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణతో నేతల బేటి

నేతలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ

అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో

బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ధర్మవరం రూరల్ బిజెవైఎం నూతన కమిటీ నియమించారు. బిజెవైఎం ధర్మవరం రూరల్ కమిటీ అధ్యక్షుడిగా నీరుగంటి పోతులయ్య వాల్మీకిను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యేగోనుగుట్ల సూర్యనారాయణను కమిటీ సభ్యులతో కలిసి కృతజ్ఞతలు తెలుపుకున్నట్లు పోతులయ్య తెలిపారు. నా ఈ పదవి కారకులైన బిజెపి ధర్మవరం రూరల్ అధ్యక్షులుపెద్దిరెడ్డి అరవిందరెడ్డికి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజరెడ్డికి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్‌రెడ్డికి, బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపినట్లు పోతులయ్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

సూర్యనారాయణతో సమావేశానికి హాజరైన నేతలు

నిష్పక్షపాతంగా విధులు న్విహించండి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి మాధవ రెడ్డిలు

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి తమ విధులు నిర్వహించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోనిమినీ కాన్ఫరెన్స్ హాలు నందు నోరబుల్ పోలింగ్ కేంద్రాల్లో నియోజకవర్గ ఎన్నికల అధికారుల దినచర్య, క్లైముల పరిష్కారం, పోలింగ్‌కేంద్రాల్లో మౌళిక వసతులు ఇతర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, విఆర్ఓ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిబంధనలను ఏమాత్రం ఉల్లంఘించినా కఠిన చర్యలు ఉంటాయని, కోడ్ అమల్లోకి వచ్చిన దగ్గర నుండి సిబ్బంది అంతా భారత ఎన్నికల సంఘం ఆధీనంలోనే పని చేస్తారన్నారు. కమీషన్ ఇచ్చిన నిబంధనల మేరకు పని చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాల ఉన్నాయని, వాటిలో క్షేత్రస్థాయిలో నియోజకవర్గ ఎన్నికల అధికారి, డిఎస్‌పిలు సౌకర్యాల కల్పనకు కృషి చేయాలన్నారు. ఏదైనా పోలింగ్ కేంద్రం పరిధిలో 1500ల ఓట్లకు మంచి ఉంటే మరో కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవాలని, ఓటరు సవరఫ ఫారం -6,08 క్లైములను ఈనెల 29లోపుపరిష్కరించాలని, ఫారం-7 క్లైములపై అన్ని రికార్డులను పరిశీలించి జిల్లా ఎన్నికల అధికారి ఆమోదంతో తొలగించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈవిఎం, వివిప్యాట్స్, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాల వివరాల జాబితా సిద్ధం చేసుకొని ఆయా పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, పోలీస్ సేక్టార్

సమావేశంలో హాజరైన ఎన్నికల అధికారులు

అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాలను వెంటనే సందర్శించాలన్నారు. ఎన్నిలక సామాగ్రి తరలింపు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో నిర్లిప్తత విడనాడాలని, ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించినా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. గతడచిన ఎన్నికలలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అన్నింటికీ సిద్ధంగా ఉండాలని, అందులో 390 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను సేకరించడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఫోటో, వీడియో గ్రఫీ నిర్వహించాలని, ఇచ్చిన యాప్‌లలో వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు, కదిరి శంశీకృష్ణ, పుట్టపర్తి భాగ్యరేఖ, ధర్మవరం వెంకటశివరామిరెడ్డి, మడకశిర నియోజకవర్గ ఎన్నికల అధికారి, డిఎస్‌పిలు వాసుదేవన్, శ్రీనివాసులు, శ్రీలత, కంజక్షన్, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నేతలతో ఎమ్మెల్యేకాపు రామచంద్రారెడ్డి భేటి

ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు పురందేశ్వ రిలను రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామ చంద్రారెడ్డి సోమవా రం పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో కలిశారు. రాయదుర్గం వైసీపీ టికెట్ మెట్టు గోవిం దరెడ్డికి ఖరారు చేయడంతో వైసీపీ ఎమ్మెల్యే కాపు గుడ్ బై చెప్పి తటస్థంగా ఉన్న విషయం తెలిసిందే. అనంతపురం జిల్లా రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే కాపు రామచం ద్రారెడ్డి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిశాడు. కండువా కప్పుకొని పార్టీలో చేరలేదని బిజెపివర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా బిజెపిలో చేరి పొత్తులో భాగంగా అనంతపురం లోక్ సభ నుంచి బిజెపి నుంచి పోటీ చేయాలని ఎమ్మెల్యే కాపు రామచంద్రా రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియవ చ్చింది. పొత్తు లేకపోతే రాయ దుర్గం నుంచి బిజెపి తరపున పోటీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఇటీ వల ఢిల్లీకి కూడా వెళ్లి బిజెపి పెద్దలు కలిసినట్లు కూడా ప్రచారం జరుగు తోంది. ఈ నేపథ్యంలో సోమవారం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని ఎమ్మె ల్యే కాపు కలవడం ప్రాధాన్యత సంతరించు కుంది. సం దర్భంగా ఎమ్మె ల్యే కాపు రామ్చంద్రారెడ్డి తనను కలి సిన విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసేందుకే వచ్చాను. మా జిల్లాకు సంబంధం లేని మీటింగ్ ఇక్కడ జరుగుతుంది. అందుకే మీటింగ్‌లో నుంచి నేను బయటికి వచ్చేసాను అని చెప్పారు. బిజెపిలో ఎప్పుడు జాయిన్ అయ్యేది తర్వాత తెలియజేస్తాను. ప్రస్తుతానికి పూర్తిగా ఏ నిర్ణయం తీసు కోలేదు. నేను వైసీపీని పర్తిగా వది లేశాను. ఆ పార్టీతో నాకు సంబంధం లేదు. వచ్చే ఎ న్నికలలో నేను పోటీ చేస్తున్నాను. ఏ పార్టీ అనేది త్వ రలో చెబుతాను. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను మర్యాద పూర్వ కంగా కలిసేందుకు వచ్చాను. ఆయన వద్ద ఆత్మీయంగా టీ తాగము, త్వరలోనే అ న్ని విషయాలు వివరిస్తానని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వెల్లడించారు.

'మాఫీ'ల వైపు సామాన్యుల 'చూపు'

- ఎన్నికల ఎజెండాలు సామాన్యులకు ఉపశమనమిచ్చేనా..?
- ప్రజాకర్షక హామీలతో పోటీ పడుతున్న పార్టీలు
- రాజకీయ పార్టీల మితిమీరిన హామీలతో డైలమాలో ఓటరన్న

నల్లమాడ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త,

ఏది నమా ల్లో..నమ్మకూడదో కానీ ఐదేళ్ళలో రాష్ట్రం సింగపూర్ అయినా, రాయలసీమ రత్నాలసీమ అయినా, సామాన్యుడు కుభేరుడు అయినా ఆశ్చర్యపోనక్కర్లేదంటున్నాయి రాజకీయపార్టీలు. ఎలాగైనా అధికారం దక్కించుకోవాలనే లక్ష్యంతో సామాన్యఓటర్లను ఆకర్షించడానికి సాధ్యంకానీ హామీలను సైతం ప్రజలకు ఇస్తామని రాజకీయపార్టీలు ఎరవేస్తూ ఓటర్లను డైలమాలో పడేస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అభివృద్ధికన్నా సంక్షేమరంగానికే ఎక్కువ డిమాండ్ ఉందనే విషయాన్ని పసిగట్టిన పార్టీలు రైతురుణాలు, డ్వాక్రా, ఫెన్సన్లు, ఉచితవిద్య, రిజర్వేషన్లు తదితర అసాధ్యమైన పథకాలను సుసాధ్యం చేస్తామంటూ పార్టీలు పోటీపడుతుండడం చూస్తుంటే ప్రజాస్వామ్యం పరిహాసానికి గురైయ్యేటట్టుంది. కోట్లరూపాయలు ఖర్చుపెట్టి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైతే వారి సంపాదన సమకూర్చుకోవడంతో పాటు పైహామీలను నెరవేర్చగలరా అను సంధిగ్ధంలో సామాన్యులు మునిగితేలుతున్నారు. వరుస కరువులతో ఆర్థికఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న రైతులు, సామాన్యకూలీలు, పట్టణపేదల ఓటర్ల అవసరాన్ని ఆసరాగా తీసుకొని తాత్కాలిక ఉపశమనంకోసం ఆయా పార్టీలు ఓటర్లను దాసోహం చేసుకుంటున్నాయి. వ్యవసాయాభివృద్ధి, ధరల సమతుల్యం, ఉపాధికల్పన, ఉద్యోగఅవకాశాలు, పారిశ్రామికోత్పత్తి, విద్యా వ్యవస్థలు తదితర రంగాలు అభివృద్ధికోసం మేనిఫెస్టోలు రూపొందించాల్సిన పార్టీలు 'మాఫీ'లు, తాత్కాలిక సంక్షేమాలతో నాగరికతను తిరోగమన దిశగా తీసుకెళ్తున్నాయి. ఈ తతంగమంతా కేవలం అధికార వ్యామోహం, రాజకీయపార్టీలు రాజ్యాధికారంలో పైచేయి సాధించడానికి పన్నుతున్న కుటిలక్షేత్రమని చాలామంది అభిప్రాయపడుతున్నారు. రాయలసీమ విషయానికి వస్తే గత కొన్నేళ్ళ నుండి నిత్యకరువులతో అల్లాడుతున్నఉమ్మడి 'అనంత' జిల్లాలలో అభివృద్ధి కుంటుపడుతుండడం నిదర్శనంగా ఉంది. జిల్లాలో కరువు నివారణకు, వలసలు ఆపడానికి, నీటిపారుదల తదితరాలను నివారించడానికి కృతనిశ్చయంతో ఉన్నామంటూ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టగలిగే పార్టీ ఒక్కటి కనపడడంలేదు. జిల్లాలో శాశ్వత కరువు నివారణకు అయ్యప్ప న్‌కమిటీ సూచించిన ప్రణాళికలు నామమాత్రంగానే అమలవుతున్నాయి. కోట్లు ఖర్చుపెడితే చాలు రాజకీయ పరిజ్ఞానం లేకున్నా ప్రజాప్రతినిధి కావచ్చనే నాయకుల దురాలోచనను ఓటర్లు తిప్పికొడితే అభివృద్ధి, సంక్షేమం, ధనిక-పేద సమతుల్యం తప్పకుండా సాధించవచ్చనే సంకల్పాన్ని కరువుజిల్లా వాసులు అవగతం చేసుకోవాలని పలువురు రాజనీతిజ్ఞుల అభిప్రాయంగా ఉంది.

నీటి సమస్య పరిష్కరించాలని నిరసన

లేపాక్షి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సచివాలయం ముందు ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న దృశ్యం

లేపాక్షి మండలం కంచిసముద్రం గ్రామంలోని ఎస్‌సి కాలనీలో నీటి సమస్య తీవ్రం కావడంతో ఈ విషయాన్ని సంబంధిత సర్పంచుకు, పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు విన్నవించినా ప్రయోజనం లేకపోవడంతో సిపిఎం నాయకులు ప్రవీణ్‌కుమార్, నరసింహప్పల ఆధ్వర్యంలో కంచిసముద్రం ఎస్‌సి కాలనీవాసులు సచివాలయం ముందు ఖాళీ బిందెలతో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ గత నెల రోజులుగా నీటి సమస్య జటిలంగా వున్న అటు నాయకులు గాని ఇటు అధికారులు గానీ పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. బోరు బావుల్లో సమృద్ధిగా నీరు వున్నప్పటికి నిర్వహణ లోపం వల్లనే ఎస్‌సి కాలనీకి నీరు సరఫరా కాలేదన్నారు. త్వరితగతిన నీటి సమస్య పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో నిరసన దీక్షలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఇందుకు స్పందించిన పంచాయతీ కార్యదర్శి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలపడంతో దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కాలనీవాసులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ ఉత్సవ విగ్రహాలకు రంగులు

లేపాక్షి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

లేపాక్షి దుర్గ, వీరభద్రస్వామి ఆలయంలో ఉత్సవాల సమయంలో వినియోగిస్తున్న సిమెంట్ విగ్రహాలకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్ తన సొంత ఖర్చుతో రంగులు వేయించారు. ఈ ఏడాది మహాశివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని చైర్మన్ ఇటీవల పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది ఆలయంలో మూలన వున్న సిమెంట్ విగ్రహాలను గమనించి వాటికి రంగులు వేయించాలని బావించి వెంటనే చిత్రకారులతో రంగులు వేయించారు. దీంతో రామానందన్ చొరవ పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు...

మండలంలోని గ్రామాల్లో పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దామని శ్రీధరఘట్ట పీహెచ్‌సి వైద్యాధికారిణి గీతా భార్గవి, కుమారాజాలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని శ్రీధరఘట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లతోను, అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్చి 3వ తేదీన జాతీయ స్థాయిలో పల్స్‌పోలియో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న చంటి పిల్లలు అందరికి పోలియో చుక్కలు వేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పీహెచ్‌సీ పరిధిలో ఉన్న 5సంవత్సరాల లోపు పిల్లలు 2,814మంది ఉన్నారని, వీరందరికి పోలియోచుక్కలు వేసేందుకు సంసిద్ధంచేశామన్నారు. 2014లోనే భారత దేశాన్ని పోలియో రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందని, అయితే పక్క దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదవుతుండడంతో ముందు జాగ్రత్తగా పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, ఎంపిహెచ్ఓ శివప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్లు ఉమాదేవి, బాలాజీ, ఎఎన్‌ఎంలు, ఆంగన్వాడీలు, ఆశావర్కర్లు తదితరులు పాలొనగన్నారు.

సజ్జలను కలిసిన మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి...

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

సజ్జల రామకృష్ణరెడ్డిని కలిసిన గౌని లక్ష్మీకాంతరెడ్డి

తాడేపల్లి సీకే కన్వెన్షన్ హాల్‌లో వైయస్ఆర్‌సిపి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కీలక సమావేశంలో సజ్జల రామకృష్ణరెడ్డిని గుమ్మఘట్ట మండల కన్వీనర్, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు గౌని లక్ష్మీకాంతరెడ్డి మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. మండలంలో పలు విషయాల గురించి ఆయనతో చర్చించినట్లు సమాచారం.

విద్యార్థులకు పెన్నులు పంపిణీ

విద్యార్థులకు పెన్నులు అందచేస్తున్న జగన్‌మోహన్

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని మహాత్మాగాంధీ మున్సిపల్ పాఠశాలలో మంగళవారం ఫిజిక్స్ ఉపాధ్యాయుడు జగన్‌మోహన్ 50 మంది 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్స్ తదితర పరీక్షా సామాగ్రిని అందచేశారు. 10వ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులకు సహకారం అందించాలని ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జగన్‌మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సామాజ్యం, హరీష్, బాబు, నాగప్ప, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులనుండి మినహాయింపు ఇవ్వాలి ఎస్‌టియు

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

డిఆర్ ఓ కొండయ్యకు వినతి పత్రం ఇస్తున్న ఎస్‌టియు నాయకులు

త్వరలో జరగబోవు సాధారణ ఎన్నికల విధుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని కోరుతూ ఎస్టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్ డిఆర్వో కొండయ్య కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోవు 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇటీవల ప్రమాదాలకు గురై మెడికల్ లీవ్ లో వున్న ఉపాధ్యయులకు, మెటర్నిటీ లీవ్ లో ఉన్న ఉపాధ్యయులకు, ఒంటరి మహిళలకు, చంటి పిల్లల తల్లులకు, రిటైర్మెంట్ దగ్గరలో వున్న ఉపాధ్యయులకు, బధిర, అంగవైకల్యం కలిగిన ఉపాధ్యయులకు, ఇటీవల ప్రమాదాలకు గురై కోలుకుంటున్న ఉపాధ్యయులకు, ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల విధులకు హాజరైన ఉపాధ్యయులకు ఎన్నికలు ముగిసిన వెంటనే సుధూర ప్రాంతాలకు వెళ్ళేవలసిన నేపథ్యంలో బస్సు సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా క్యార్యదర్శులు సంపత్‌కుమార్, వెంగమనాయుడు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేనే

-ఢిల్లీలో అగ్రనేతలకు కలిసిన ఇనాయతుల్లా

హిందూపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మాజీ సిఎం ఫరూక్‌అబ్దుల్లాతో

ఈ ఎన్నికలో హిందూపురం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్లు స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు ఎంహెచ్ ఇనాయతుల్లా వెల్లడించారు. తన నివాసంలో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ ఇతర పార్టీల అగ్ర నేతలను కలిశానని సంబంధిత ఫోటోలను విడుదల చేశారు. కాంగ్రెస్ సీనియర్లు దిగ్విజయ్‌సింగ్, జార్జ్‌ఫెర్నాండేజ్, జమ్మూ కాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లా, తదితరులను కలిసి మాట్లాడానని చెప్పారు. త్వరలో రాహుల్‌గాంధీతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుతానని, కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ బిఫామ్ తీసుకుంటానని ధీమా వ్యక్తం చేశారు.

మున్సిపల్ మార్కెట్‌లో స్థలం కబ్జాకు యత్నం

కబ్జాదారుల కన్ను పడిన జాగా ఇదే

హిందూపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

అక్రమార్కులకు, కబ్జాదారులకు స్థానిక మున్సిపల్ మార్కెట్ నూతన భవనం కల్ప తరువుగా మారింది. ఇప్పటికే కోట్లాది రూపాయలు అక్రమార్జన చేశారని ఆరోపణలు వున్నాయి. ఈ క్రమంలో తాజాగా మార్కెట్ ఆవరణలో ఓ వైపు మొక్కలు పెంచి ఖాళీగా వున్న స్థలంపై కబ్జాదారుల కన్ను పడింది. ఈ ప్రదేశంలో షెడ్డు వేసి బాడుగకు ఇచ్చేందుకు కొందరు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. షెడ్ నిర్మాణం కోసం ఇనుప కంబీలను అక్కడికి తెచ్చి వుంచారు. ఈ విషయం తెలిసిన మార్కెట్ వ్యాపారులు, స్థానికులు వెంటనే అప్రమత్తమై మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. కమీషనర్ ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది వెంటనే మార్కెట్‌కు వెళ్లి ఇనుప కంబీలను స్వాధీనం చేసుకుని మున్సిపల్ కార్యాలయానికి తరలించారు.

కార్యకర్తలకు అండగా తెదేపా... కాలవ

కణేకల్లు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాలవ శ్రీనివాసులు

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును తట్టు కోలేక మరణించిన కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని రాయదుర్గం నియోజకవర్గం తెదేపా అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గోపులాపురం గ్రామంలో చంద్రబాబు అక్రమ అరెస్టు వార్తతో మరణించిన తలారి వన్నూరప్ప కుటుంబాన్ని ఆ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా వైసిపి ప్రభుత్వం చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసిందన్న ఆవేదనతో రాష్ట్రంలో దాదాపు 217మంది మరణించారన్నారు. నిజం గెలవాలి అనే కార్యక్రమం ద్వారా చద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆ కుటుంబాలను పరామర్శిస్తున్నారన్నారు. ఒక్కో కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సహాయం అందించిందన్నారు. అదే విధంగా గోపులాపురం గ్రామంలో మరణించిన తలారి వన్నూరప్ప కుటుంబానికి కూడా రూ.3లక్షలు మంగళవారం నేరుగా వారి ఖాతాలో జమ చేశారని తెలిపారు. అనంతరం పార్లమెంట్ పరిధిలో ఏగుడురు అకాల రణం చెందారని తెలిపారు. భవిష్యత్తులో గోపులాపురం గ్రామానికి నారా భువనేశ్వరి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. తలారి వన్నూరప్ప అకాల మరణం పార్టకి తీరని లోటని కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఆ కుటుంబానికి తాము ఎప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప, బసవరాజు, యువత బాయినేని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో వీరబ్రహ్మేంద్రస్వామి ప్రతిష్ట

కంబదూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:

స్వామి వారి దృశ్యం

మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి నూతన ఆలయంలో ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మంగళవారం గ్రామస్తులందరూ కలసి కలశపూజ, హోమం నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి, అమ్మవారి విగ్రహాలకు జలాభిషేకం, కుంకుమార్చన, అభిషేకాలు చేపట్టారు. మధ్యాహ్నం పూజా

హోమం నిర్వహిస్తున్న దృశ్యం

కార్యక్రమాలకు హాజరైన భక్తులకు భోజనం ఏర్పాటు చేశారు. బుధవారం ధ్వజస్తంభ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

కుంటు మారెమ్మకు ప్రత్యేక పూజలు...

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కుంటుమారెమ్మకు మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి జలాబిషేకం, పుష్పాభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం పొందేందుకు రాయదుర్గం పట్టణం నుండి మరియు చుట్టు ప్రక్కల గ్రామల నుండి వందలాది మంది భక్తాదులు హాజరైయారు.

బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

రామగిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కుంటిమద్ది పంచాయితీలోని సుద్దుకుంట పల్లి తండాలో పరిటాల సునీత ఆదేశాల మేరకు ఇంటింటికి తిరిగి బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే మన రాష్ట్రం బాగుంటుందని రాప్తాడులో సునీత ఎమ్మెల్యే అవుతారు. ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీని గెలిపించాలని బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంని పెద్ద ఎత్తున సుద్దుగుంటపల్లి గ్రామంలో విజయవంతంచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కుంటి మద్ది రంగయ్య, మాజీ జడ్పిటిసి రామ్మూర్తి నాయుడు, మండలకన్వీనర్ సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, మాజీ ఎంపిపి పరంధాం యాదవ్, శంకర, గ్రామకమిటీ అధ్యక్షులు ఆనంద్, ఎస్టీ సెల్ విజయ్‌కుమార్, నాయక్ వెంకటేష్‌నాయక్, మల్లాలఆంజినేయులు ఈశ్వరయ్య,లింబు, పెద్దఎత్తున కుంటిమద్ది పంచాయితీలోని మహిళలు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంతర్‌రాష్ట్ర సేవా పురస్కారం అందుకున్న రంజాన్

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సేవా పురస్కారం అందుకుంటున్న రంజాన్

పట్టణానికి చెందిన లెజండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పి.రంజాన్ అంతర్‌రాష్ట్ర సేవాపురస్కారం అందుకున్నారు. కర్ణాటక రాష్ట్రం సిరిగుప్పలోని శ్రీనేతాజి వ్యాయామ పాఠశాలలో సోమవారం శివుని క్షేత్రాల దేవసంకల్పసాధన వారు రాష్ట్రస్థాయి పురస్కారాల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక సేవాసంస్థర్, నమాజేష్టవ జిఐఎల్ రావణ్ లాంగ్వేజ్ చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. అంతర్‌రాష్ట్ర సేవా పురస్కారం అందుకున్న రంజాన్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

8 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఉద్యోగాలకు ఎంపికైన వారితో కళాశాల యాజమాన్యం

పట్టణంలోని శ్రీశంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న 8 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. బెంగుళూరుకు చెందిన ప్రముఖ సంస్థ ఆల్‌సెక్ టెక్నాలజీస్‌వారు మంగళవారం ఉద్యోగమేళా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థద్వారా మూడు రౌండ్ల ఇంటర్వ్యూలు నిర్వహించగా చివరి రౌండ్‌లో 8 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఏడాదికి 2.6 లక్షల వార్షిక వేతనం వుంటుందని హెచ్ఆర్ మేనేజర్ రోషన్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కెసి హరికుమార్, ప్రిన్సిపాల్ గోపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కెరియర్ ప్రమోషన్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వరప్రసాద్, పరిపాలన అధికారి డాక్టర్ చంద్రశేఖర్, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్‌బాబు, అధ్యాపకులు బసెట్టి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మాజీ ఎంపిటిసి మృతి

వెంకటేశ్వరనాయుడు (ఫైల్‌ఫోటో)

గుత్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలలోని రజాపురం గ్రామానికి చెందిన టిడిపి మాజీ ఎంపిటిసి వెంకటేశ్వరనాయుడు (54) అనారోగ్యం కారణంగా మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన కర్నూల్ ఆసుప త్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. గతంలో ఆయన టిడిపిలో క్రీయాశీలకంగా వ్యవహరించారు. ఆయన మృతి పట్ల పలువురు టిడిపి నేతలు సంతాపం తెలిపారు.

డైలీ మార్కెట్ సుంకం వేలం వాయిదా

కమీషనర్ శ్రీనివాసులు

గుత్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

గుత్తి మున్సిపల్ పరిధిలోని దినసరిమార్కెట్, బస్టాండ్, జంతువధశాలకు సంబంధించి బహిరంగ వేలాన్ని వాయిదా వేసినట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు తెలిపారు. అనివార్య కారణాల వల్ల ఎగ్జిక్యూటీవ్ అథారిటీ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వేలం తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

తాగునీటి సిస్టన్లకు మరమ్మత్తు

వార్త ప్రభావం

అగళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

చెడిపోయిన సిస్టర్లను మరమ్మత్తు చేయరా, మధర్ ప్లాంట్ మూసివేసినట్లేనా అనే శీర్షికలతో వార్తలో వెలువడిన కథనానికి అటు మిత్ర, ఇటు ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ మనునాయక్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్ స్పందించి మండల కేంద్రంలో పని చేయని రెండు తాగునీటి సిస్టన్లను మరమ్మత్తు చేయించడంతో సిస్టన్‌లోకి ట్రాక్టర్ల ద్వారా స్టీల్ ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రజలు సిస్టన్‌లోకి ఐదు రూపాయలకాయిన్ వదిలి నీటిని తీసుకెళ్తున్నారు. మంచి నీటి పథకాలను మరమ్మత్తు చేయించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పాడైన రోడ్లను బాగు చేయరా..

అగళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ధ్వంసమైన కల్వర్టు దృశ్యం

గత ఏడాది కురిసిన అధిక వర్షానికి పాడైన రోడ్లను ధ్వంసమైన కల్వర్టులను పునరుద్ధరిం చకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మధుడి-ఆలూడి కమ్మదపల్లి సమీపంలో మూడు చోట్ల రోడ్డు ధ్వంసమైంది. రోడ్డు పాడైన రెండు మూడు చోట్ల మరమ్మత్తు చేయించకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రెండుమూడు సార్లు అక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. అదే విధంగా అగళి, ఇరిగేపల్లి మధ్యలో ఉన్న సువర్ణముఖి నదికి అడ్డంగా ఉన్న కల్వర్టు కూడా ధ్వంసమైంది. దానిని మరమ్మత్తు చేయించకపోవడంతో ఇరిగేపల్లి గ్రామస్తులు స్వచ్ఛందంగా ప్రకాష్ అనే యువకుడు జెసిబి ద్వారా మట్టిని తవ్వించి తాత్కాలికంగా రోడ్డును బాగు చేయించారు. అదే విధంగా కోడిపల్లి-హనుమనపల్లి రోడ్డు కూడా అధిక వర్షానికి కోసుకుపోయింది. అక్కడ కూడా మరమ్మత్తు చేయించకపోవడంతో పాడైన రోడ్లను పట్టించుకునే వారే లేరు. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ధ్వంసమైన కల్వర్టును, పాడైన రోడ్లను పకడ్బందీగా బాగు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

భవన నిర్మాణ రంగానికి పూర్వ వైభవం టీడీపీతోనే సాధ్యం..!

-త్వరలో జరిగే ఎన్నికల్లో పయ్యావుల కేశవ్ అఖండ మెజార్టీతో గెలిపించండి -భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో టీడీపీ నేత పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

భవన నిర్మాణ రంగానికి పూర్వ వైభవం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని షిరిడి సాయి నగర్‌లోగల భవన నిర్మాణ సంఘం కార్యాలయంలో మంగవారం జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భవన నిర్మాణ రంగం కుదేలైందన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక మోదలు ముడిసరుకుల ధరలు పెరగడంతో నిర్మాణాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి కార్మికులకు చేయడానికి పనులులేక అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది టీడీపీ-జనసేన ప్రభుత్వమేనని నారా చంద్రబాబునాయుడు భవన నిర్మాణ రంగానికి పూర్వ వైభవం తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడుతారన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో పయ్యావుల కేశవ్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించారని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మాదినేని రామాంజినేయులు, ప్యారం కేశవానంద, యేళ్ల తిమ్మప్ప, ఖలంధర్, భవన నిర్మాణ కార్మికులు కె.ఖాదర్‌బాషా, బళ్లారి నజీర్, రసూల్, మాబు, మల్లికార్జున, బేల్తార్ బాష, మీనుగ ఓబులేష్, సుంకన్న, శివశంకర్, బుడెన్, మాబుపీరా, హుస్సేన్‌పీరా, తొండం హనుమంతు, యం.ఓబులేసు, బి.రామాంజినేయులు, యం.పెద్దన్న, కళ్యాణ , అంజి, వడ్డే లాలుస్వామి, వడ్డే చిరంజీవి, వడ్డే రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సాధన సభ పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపింది

-విలేఖరుల సమావేశంలో పార్టీ సమన్వయకర్త పొడపాటి రామానాయుడు

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పొడపాటి రామానాయుడు తదితరులు

జిల్లా కేంద్రం అనంతపురంలోని కొత్తూరు జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ సాధన సభ విజయవంతమై పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపిందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పొడపాటి రామానాయుడు అన్నారు. మంగళవారం ఆయన పార్టీ ఇతర నాయకులతో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. సభకు హాజరైన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షులు వై.ఎస్.షర్మిలరెడ్డి ప్రకటించిన ప్రధాన హామీ ప్రతి పేద కుటుంబానికి నెలకు 5,000 రూపాయలు ఇచ్చే పథకం చరిత్రను తిరగరాస్తుందన్నారు. న్యాయ సాధన సభ విజయవంతంతో జగన్మోహన్‌రెడ్డి, చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ గుండెల్లో గుబులు మోదలైందన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని దాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ రాష్ట్ర నాయకులు అబ్బాస్, జిల్లా కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు, కూడేరు, విడపనకల్లు మండలాల కన్వీనర్లు నారాయణస్వామి, రాముడు, ప్రధాన కార్యదర్శి హరి, నాయకులు కుమారస్వామి, హనుమంతు, రమణ, యువజన కాంగ్రెస్ నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

మేము సిద్ధం-మా బూత్ సిద్ధం సమావేశంలో పాల్గొన్న వై.విశ్వేశ్వరరెడ్డి

-హాజరైన ఐదు మండలాల పార్టీ బాధ్యులు, జేసీఎస్ కన్వీనర్లు

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మంగళగిరిలో జరిగిన మేము సిద్ధం-మా బూత్ సిద్ధం కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఐదు మండలాల బాధ్యులు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మంగళగిరిలోని సి.కె.కన్వెన్షన్‌లో జరిగిన మేము సిద్ధం-మా బూత్ సిద్ధం సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు. పార్టీ ఇంచార్జులు, బాధ్యులతో నిర్వహించిన ఈ సమావేశానికి వై.విశ్వేశ్వరరెడ్డి ఆదేశాలతో ఐదు మండలాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు హాజరయ్యారు. ఎన్నికలకు సమాయత్తం చేసి వారికి దిశానిర్దేశం చేయడానికిగాను అధినేత ఈ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు సి.పి.వీరన్న, ఉరవకొండ, బెలుగుప్ప, కూడేరు, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు ముష్టూరు సుంకన్

టిడిపిలోకి వలసల పరంపర

- ఇనగళూరు, గొల్లపల్లి గ్రామాల్లో వైసిపి షాక్ - జగన్ పాలనకు స్వస్తి పలికేతే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : ఓడీచెరువు మండలంలో వైసిపి నుంచి టిడిపిలోకి వలసల పరంపర కొనసాగుతోంది. మండల పరిధిలోని ఇనగళూరు పంచాయితీ గొల్లపల్లి, ఇనగళూరు గ్రామాల్లో వైసిపికి గట్టి షాక్ తగిలింది. ఆయా గ్రామాల నుంచి సుమారు 53 కుటుంబాలు మంగళవారం జగన్ పాలనను వ్యతిరేకిస్తూ వైసీపికి మంగళం పాడి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, నియోజకవర్గ పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, పార్థసారధిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.... విధ్వంస పాలనకు జగన్ కేరాఫ్ అడ్రస్‌గా మారాడన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారన్నారు. ఎక్కడ చూసినా అరాచకం, విధ్వంసం, ప్రశ్నించిన వారిపై దాడులు ఎక్కువైయ్యాయన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగన్ పాలనకు స్వస్తి పలికి చంద్రన్న పట్టం కడితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. అనంతరం పార్టీలోకి చేరిన వారికి కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో డప్పు వాయిద్యాలతో, బాణాసంచా పేల్చుతూ, పూలవర్షం కురిపించి పల్లెకు అపూర్వస్వాగతం పలికారు. వైసిపి కన్వీనర్ స్వగ్రామంలో జోరుగా టిడిపిలోకి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్, తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహమ్మద్, మైనార్టీ సెల్ ఆరిఫ్‌ఖాన్, ఇర్షాద్, మాజీ ఎంపిటిసిలు రాజారెడ్డి, రామానాయుడు, సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు, టిడిపి నాయకులు నిజాం, దారా నాగేంద్ర, సాకివేల శ్రీనివాసులు, బోనాల బాలక్రిష్ణ, సాంబశివారెడ్డి, అంజిన్‌రెడ్డి, గంటా శ్రీనివాసులు, మస్తానమ్మ, చౌట కిష్ట, కొండే ఈశ్వరయ్య, జయచంద్రారెడ్డి, ఎస్సీ సెల్ గంగాద్రి, షానవాజ్, మల్లికార్జున, సోము, తుమ్మల మహబూబ్‌బాష, పీట్ల సుధాకర్, జెరిపిటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి చేరినవారితో పల్లె, నిమ్మల

వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్తు ఎక్కడ ?

- రైతుల ఉసురు కొట్టుకుపోతారు - విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడిలో పల్లె

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు వ్యవసాయానికి పగటి పూట నాణ్యమైన తొమ్మది గంటల విద్యుత్తు ఇస్తామన్న హామీ ఎమైందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో రైతులు, టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకుని మంగళవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టిడించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ మాట తిప్పం మడమ తప్పం అంటూ.... మ్యానిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేశామని అబద్దాలు చెప్పకుంటున్న జగన్ రైతులకు తొమ్మిది గంటల విద్యుత్తు హామీని విస్మరించాడన్నారు. జగన్ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో విద్యుత్ కోతలు అధికమయ్యాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అప్రకటిత విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. లో ఓల్టేజి కారణంగా కోత దశలో ఉన్న పంటలకు నీరందక ఎండిపోతున్నాయన్నారు. అంతే కాకుండా విద్యుత్ కోతలతో వేరుశనగ, మొక్కజొన్న, వరి, కూరగాయాల పంటలతో పాటు ఉద్యానవన పంటలు ఎండిపోతున్నాయన్నారు. రాష్ట్రంలో ఏ రైతు కూడా సంతోషంగా లేరన్నారు. ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తప్పక తుగులుతుందన్నారు. సైకో జగన్ పాలనకు స్వస్తి పలికితేనే వ్యవసాయ రంగం బాగుపడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏడిఈ ఓబుళేసు, ఏఈ రామ సురారెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, పార్థసారధిరెడ్డి, మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్, టిడిపి నాయకులు గిరినాథరెడ్డి, జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, కంచి సురేష్, రమణారెడ్డి, నాగరాజు, మాజీ ఎంపీపి బ్రహ్మానందరెడ్డి, ప్రేమానందరెడ్డి, జయచంద్రారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నారపరెడ్డి అఖిలా, భాగ్యమ్మ, పాలమ్మ, సాలెమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తెదేపాతోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం

పట్టణ మెజారిటి 15వేల పైమాటే.... కాలవ స్పష్టికరణ

రాయదుర్గం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

తెలుగుదేశం పాలనతోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని రాయ దుర్గం టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 13వ వార్డులో నారా చంద్రబాబు నాయుడు కాలనీలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గంలో తాను ఏ గ్రామంలో పర్యటించినా ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. ముఖ్యంగా పట్టణంలో జనాధరణ అపురూపంగా ఉందన్నారు. పట్టణ ఓటర్లు తనకు 15వేలకు పైగా మెజారిటి ఇచ్చి గెలిపిస్తారన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, రాయ దుర్గంలో కాలవ శ్రీనివాసులు గెలవాలనే దృఢమైన సంకల్పం అన్ని వర్గాల ప్రజల నుండి వ్యక్తమవుతోందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో భర్త మరణించినా తనకు వితంతు ఫించన్ మంజూరు చేస్తే వైసీపీ సర్కారు అన్యాయంగా తన పెన్షను తొలగించిందని ఓ మహిళ కాలవతో ఆవేదన వ్యక్తం చేశారు. రాయ దుర్గం తెలుగుదేశం పార్టీ కంచు కోటను బద్దలు కొడతానని మెట్టు గొవిం దరెడ్డి గొప్పలు పోతున్నాడని అది ఎవరి తరం కాదని ఆయన విమర్శించారు. మెట్టువి ఉత్త ప్రగల్భాలేనని ఎద్దేవ చేశారు. జగన్‌రెడ్డి భారీగా పెంచిన కరెంటు చార్జీలను ఏ కుటుంబం కూడా జీర్ణించుకోలేక పోతోందన్నారు. అసమర్థుడైన వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పైతాను 50వేల మెజారిటితో గెలుస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం అధ్యక్షుడు కరేగౌడ మంజునాథ, వార్డు ఇన్‌చార్జ్ నాగరాజునాయక్, మాజీ కౌన్సిలర్లు టంకశాల హనుమంతు, పొరాళ్ల పురుషోత్తం, గాజుల వెంకటేశఉలు, కడ్డిపూడి మహబూబ్‌బాషా, పూజారి శివ, బండి చిన్న, ఇనాయత్, కొండాపురం శ్రీరాములు, జిలాన్, ఎస్సీసెల్ మల్లి, ప్రహ్లాద, ఏటూరు కుమార్, రావుత్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న కాలవ శ్రీనివాసులు

కందికుంటను అఖండ మెజార్టీతో గెలిపించాలి

- 18 వ వార్డు ఎన్నికల ప్రచారంలో కందికుంట యశోధ దేవి

కదిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఎమ్మెల్యేగా కందికుంట వెంకట ప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కందికుంట యశోధ దేవి ప్రజలను విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణంలోని 18వ వార్డులో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రికలను అందజేస్తూ ఎన్నికల్లో కందికుంటకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల గురించి ఆలోచించే నాయకుడు కందికుంట వెంకట ప్రసాద్ అని ఎన్నికల్లో గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడతారన్నారు. గత ఎన్నికల్లో గంపెడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైకాపా ఇచ్చిన హామీలను ఏ మాత్రం నిర్వర్తించ లేకపోయారని, మళ్లీ మోసం చేయడానికి ప్రజలను అయోమయంలో నెట్టే విధంగా తప్పుడు హామీలు ఇస్తారని జాగ్రత్తగా ఉండాలని కోరారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రానికి మంచి భశిష్యత్తు ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేది తెలుగుదేశం పార్టీనేనని తెలిపారు. టిడిపి అధికారం చేపట్టిన తర్వాత ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు పరుస్తాంన్నారు. అన్నదాత పథకం కింద రైతన్నలకు ప్రతియేటా 20వేలు అందజేసి వారికి తోడ్పాటు అందించే విధంగా చొరవ తీసుకుంటారన్నారు. వైకాపాప్రభుత్వ హయాంలో రైతన్నలను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నష్టపోయిన పంటలకు ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందన ఆనరు. గత టిడిపి ప్రభుత్వ హయాంఒల 90 శాతం సబ్సిడితో డ్రిప్‌లు, స్ప్రింక్లర్లను అందజేశారని, నష్టపోయిన పంటకు ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ అందజేశారని గుర్తు చేశారు. డాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది. చంద్రబాబు నాయుడేనని మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశ్యం తో వారి సంక్షేమానికి చంద్ర బాబు ఎంతో కృషి చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం మాత్రం మహిళా సంక్షేమానికి ఏ మాత్రం తోడ్పాటు అందించలేదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికిన వైకాపా ఇచ్చిన హామీలను ఏ మాత్రం నిర్వర్తించ లేకపోయారని, మళ్లీ మోసం చేయడానికి ప్రజలను అయోమయంలో నెట్టే విధంగా తప్పుడు హామీలు ఇస్తారని జాగ్రత్తగా ఉండాలని కోరారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రానికి మంచి భశిష్యత్తు ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేది తెలుగుదేశం పార్టీనేనని తెలిపారు. టిడిపి అధికారం చేపట్టిన తర్వాత ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు పరుస్తాంన్నారు. అన్నదాత పథకం కింద రైతన్నలకు ప్రతియేటా 20వేలు అందజేసి వారికి తోడ్పాటు అందించే విధంగా చొరవ తీసుకుంటారన్నారు. వైకాపాప్రభుత్వ హయాంలో రైతన్నలను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నష్టపోయిన పంటలకు ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ అందజేశారని గుర్తు చేశారు. డాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది. చంద్రబాబు నాయుడేనని మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశ్యం తో వారి సంక్షేమానికి చంద్ర బాబు ఎంతో కృషి చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం మాత్రం మహిళా సంక్షేమానికి ఏ మాత్రం తోడ్పాటు అందించలేదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికిన

ప్రజలతో మాట్లాడుతున్న కందికుంట యశోధ దేవి

ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

ఎఒ శ్రీధర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

పుట్లూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎఒ శ్రీధర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కరువు దృష్ట్యా 200 రోజుల పనిదినాలు కల్పిస్తూ రోజుకు 600 రూపాయల కూలి చెల్లించాలని, గ్రామాల్లో ఉపాధి హామి పనులు చేపట్టాలని, గ్రామాల్లో వలసలు వెళ్లకుండా అడిగిన వారికి గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. ఉరవకొండ ప్రాంతంలో పొట్టకూటి కోసం వెళుతున్న కూలీల వాహనం కిందపడి దాదాపు 40 మంది గాయపడ్డారని వారికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. ఉపాధి పనులు జరిగే చోట టెంటు, మెడికల్ కిట్లు, మజ్జిగ, తాగునీటిని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పెద్దయ్య, ఏపి రైతు సంఘం నాయకులు వెంకటచౌదరి, భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, రంగడు, లక్ష్మయ్య, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సమావేశానికి తరలివెళ్లిన వైకాపా నాయకులు

ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న జెసిఎస్ మండల కన్వీనర్ శివప్రసాద్

యాడికి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మంగళగిరిలోని సికె కన్వెన్షన్ హాల్‌లో మేము సిద్ధం-మా బూతు లెవల్ కార్యకర్తలం మేము కూడా సిద్ధం కార్యక్రమానికి యాడికి మండలం నుండి జెసిఎస్ కన్వీనర్ శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక సూచనలు, సలహాలు అందించినట్లు ఆయన తెలిపారు. కార్యకర్తలను బలోపేతం చేసి, ఓటర్లకు సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం అవలంభించిన వివిధ పథకాల అమలు తేడాల గురించి తెలియచేయాలని ఈ సమావేశంలో పేర్కొన్నారని శివప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి పెద్దపప్పూరు మండల కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, పెద్దపప్పూరు మండల జెసిఎస్ ఇన్‌చార్జ్ పెద్దిరెడ్డి, తాడిపత్రి పట్టణ కన్వీనర్ జావేద్‌ఖాద్రి, తదితరులు హాజరయ్యారు.

అండర్ బ్రిడ్జిలను సద్వినియోగం చేసుకోండి

అండర్‌పాస్ బ్రిడ్జిని ప్రారంభిస్తున్న క్రిష్టిపాడు గ్రామ సర్పంచు శివ, రైల్వే అధికారులు

యాడికి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామ సమీపంలోని క్రిష్టిపాడు గ్రామంలో గల రైల్వే నెంబర్ 173ను, వేములపాడు రైల్వే గేటును అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా దీనిని అమలు పరిచినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేనియల్ తెలిపారు. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని ప్రధానమంత్రి నరేంద్రమోడి వర్చువల్ విధానంలో జాతికి అంకితం చేసే కార్యక్రమంలో రైల్వే అధికారులు పాల్గొన్నారు. అరగంటకు ఒకసారి రైల్వే గేటు వేస్తుండడంతో పొలాలకు వెళ్లలన్న, వివిధ గ్రామాలకు వెళ్లలన్న ఇబ్బందులు పడేవారమని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ప్రధానమంత్రి అమలు పరిచిన ఈ పథకం పట్ల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు శశిధర్, హుస్సేన్‌బాషా, సిబ్బంది ఖాశీం, క్రిష్టిపాడు గ్రామ సర్పంచు శివ, వేములపాడు నాయకులు సాంబశివుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే సిఎం జగనన్న లక్ష్యం

- కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్(పెద్దపప్పూరు), ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ప్రజా శ్రేయస్సే ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దపప్పూరు మండలం లోని సింగనగుట్టపల్లి గ్రామం లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలతో పాటు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించారు. వృద్ధులను ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఆయన వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే మరోమారు వైసిపిని ఆదరించండి - కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సంక్షేమం కావాలంటే మరోమారు వైసిపిని ఆదరించాలని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 9వవార్డులో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలతో పాటు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించారు. వృద్ధులను ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఆయన వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

తేది : 27-02-2024

శ్రీసత్యసాయిజిల్లా అమరాపురం మండలం హేమావతిగ్రామం, శ్రీసిద్ధేశ్వరస్వామి దేవాలయం నందు 08-03-2024 నుండి 15-03-2024 వరకు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ క్రింది తెలిపిన పనులకు కొటేషన్లు కోరడమైనది.

పనుల వివరాలు :- 1. అచ్చుపనులు, 2.లైటింగ్ డెకరేషన్, 3.పూలు,హారములు, తోమాలలు, పూలఅలంకరణ, 4.పాలు,పెరుగు, 5.పూజాద్రవ్యములు, కిరాణా సరుకులు, 6.గ్యాస్ సరఫరా, 7. నీటి ట్యాంకర్లు, 8.వస్త్రములు కొనుట, 9.కూరగాయలు, 10.వంటకూలీలు, 11.క్యూలైన్, 12.సష్టయర్, 13.అగ్నిగుండం శుభ్రపరచుట, 14.పరిసరాలు శుభ్రపరచుట పైపనులకు ఆసక్తిగలవారు 4 రోజులలోపు దేవస్థాన కార్యాలయంనకు కొటేషన్లు సమర్పించగరు.

ఇట్లు:-

M.H నరసింహమూర్తి,

కార్యనిర్వహణ అధికారి, శ్రీసిద్ధేశ్వర దేవాలయం, హేమావతి గ్రామం, అమరాపురం మండలం.

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152
Mail ID- rm.secunderabad@indiaseeds.com

NOTICE INVITING TENDER

Tenders are invited for **"Leftover Construction work of Precast Compound wall, Steel Board and Writing work on steel board at Production Center, Gooty under Area Office, NSC, Kurnool.** The Bid may be seen and downloaded from NSC website https://www.indiaseeds.com/ and e-nivida portal https://indiaseeds.enivida.com. The last date for submission of Bids is **19.03.2024 at 02.30 P. M. and will be opened on same day at 03.30 P.M.** The detailed terms and conditions can be seen from tender documents.

Any changes will be placed only on NSC web-site.

F. No. Engg (Gooty-Boundary wall)/
NSC: HYD/23-24/02
DATED 26.02.2024

(A BRITTO)
REGIONAL MANAGER

శ్రీపంచముఖ ఆంజనేయస్వామికి ఆకుపూజలు

శ్రీపంచముఖ ఆంజనేయస్వామికి పూజలు చేసిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పట్టణంలోని జింకావారివీధిలో వెలసిన శ్రీపంచముఖ ఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసాన్ని పురస్కరించుకుని పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. అదేవిధంగా ఆలయంలోని రావిచెట్టు, వేపచెట్టుకు ప్రదక్షిణలు చేసి పూజలు జరిపారు.

1న స్వాతి నక్షత్రం పూజలు

తాడిపత్రిరూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలంలోని ఓబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మార్చి 1వతేదీ శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. స్వామివారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు యోగానందశర్మ అభిషేకాలు, అర్చనలు, తిరుమంజనసేవ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందచేయనున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదవితరణ గావించనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోవాలని అర్చకులు తెలియచేశారు.

శ్రీలక్ష్మీసమేతనరసింహస్వామి

స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్స్ జిల్లా అధ్యక్షునిగా ఎర్రినాగప్ప

పుట్లూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్స్ జిల్లా అధ్యక్షునిగా పుట్లూరు మండలానికి చెందిన ఎర్రినాగప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం అనంతపుర ంలో కో ఆర్డినేటర్ల సమావేశం ఏర్పాటు చేసి అనంత పురం జిల్లా శాఖను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రినాగప్పను స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్స్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. తనను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోవడానికి సహకరించిన తోటి సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని ఆయన తెలియచేశారు.

ఎర్రినాగప్ప

నిఖా వేడుకకు హాజరైన రమేష్‌రెడ్డి

వరునితో రమేష్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పట్టణంలోని ఓగేటి రంగన్న ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన నిఖా వేడుకకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వరునికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

రైటప్ :

04ATP27_04ATP27.qxd 27-02-2024 PM 10:17 Page 1

ఫోర్టిస్ ఆసుపత్రిలో రోబోటిక్‌మోకాలి మార్పిడి చికిత్సలు - డాక్టర్ నవీన్ వెల్లడి

అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో

మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలకు సంబంధించి సమగ్ర రోగ నిర్ధారణ, చికత్స కోసం కర్నూలు, అనంతపురం నుంచి వచ్చే రోగులకు ఫోర్టిస్ ఆసుపత్రి (బన్నెరఘట్టరోడ్, బెంగుళూరు) ప్రాధాన్య గమ్యస్థానంగా రూపొందించుకుందని, దీనికి సంబంధించి ఆయా జిల్లాల ప్రజలకు ప్రత్యేక ప్రాతిపదికను చికిత్సలు అందిస్తున్నట్లు ఆ ఆసుపత్రి ప్రతినిధి డాక్టర్ నవీన్ తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మంగళశారం మాట్లాడుతూ.. ఆస్టియా ఆర్థరైటీస్, రమటాయిడ్ ఆర్థరైటిస్, డీజనరే టీవ్ జాయింట్ డీసీజే స్ వంటి సమస్యలకు ఇది చక్కటి చికిత్సను అందిస్తోందన్నారు. రోగుల్లో చైతన్యాన్ని పునరుద్దరించడానికి, వారి జీవన నాణ్యతను మెరుగుపర్చడానికి ఆరోథోపెడిక్స్ కన్సల్టెంట్ డాక్టర్ నవీన్ డి గౌడ నేతృత్వంలోని ఆసుపత్రి మల్టీ డిసిప్లినరీ బృందం, మాకో రోబోటిక్ సర్జరీ, సంప్రదాయక చికిత్సలతో సహా అత్యాధునిక చికిత్సల కలయికను విజయ వంతంగా ఉపయోగించిందన్నారు. బైలేటరల్ ఆర్థరైటీస్‌తో బాధపడుతున్న రోగులకు ఫోర్టిస్ ఆసుపత్రి (బన్నెరఘట్ట రోడ్, బెంగుళూరు)లో ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న రోగులకు ఫోర్టిస్ ఆసుపత్రి (బన్నె రఘట్ట రోడ్, బెంగుళూరు)లో ఆర్థోపెడిక్ టీమ్ ద్వారా విజయవంతమైన చికిత్సను అందించిన మూడు కేసులను డాక్టర్ నవీన్ ఈ సందర్భంగా ప్రముఖంగా ప్రసాత్రవించారు. శివమ్మ, అనే 61 ఏళ్ల రోగి బైలేటరల్ ఆస్టియో ఆర్థరైటీస్‌తో బాధపడుతూ తమను సంప్రదించిందని, ఫోర్టిస్ (బన్నెరఘట్ట)లోని ఆర్థోపెడిక్స్ బృందం మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా చేస్తామన్నారు.క ఏవలం ఆరు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యారన్నారు. అదే విధం, 62 సంవత్సరాల వయస్సు గల రామ మూర్తి కూడా బైలేటర్ ఆస్థియో ఆర్థరైటిస్‌తో వచ్చి, ఆయన కూడా మాకో రోబో టిక్ సర్జరీ ప్రక్రియను జరిగిన తరువాత ఐ దు రోజుల్లో డిశ్చార్జ్ అ య్యారన్నారు. 67 ఏళ్ల సుధాకర్ రాజు బైలేటరల్ ఆర్థరైటిస్‌తో బాధప డుతున్నారని, ఆయన సంప్రదాయిక మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకున్నారన్నారు. శస్త్రచికిత్స అనంతరం ఎనిమిది రోజుల్లో డిశ్చార్జ్ అయ్యారని చెప్పారు. ఇదే విధంగా కర్నూలు, అనంతపు రంలోని వారికి బెంగుళూ రులో ని ఫోర్టిస్ ఆసుపత్రి (బన్నెరఘట్ట రోడ్) లోని డాక్టర్ నవీన్, సంప్రదాయ రోబోటిక్ సర్జరీ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న డాక్టర్ నవీన్

స్వచ్ఛతాహి సేవ అవగాహన కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్వచ్ఛతాహి సేవా అవగాహన కార్యక్రమం భారత ప్రభుత్వం యువజన మంత్రిత్వ శాఖ, క్రీడలు ప్రధాని నరేంద్రమోదీ గాంధీ ఆశయ సాధన దిశగా మన పరిసరాలను మనమే స్వచ్ఛందంగా పరిశుభ్రం చేసుకోవాలని అనారోగ్యము లేని స్వచ్ఛమైన సమాజాన్ని నిర్మించాలని తలపెట్టిన స్వచ్ఛతా హి సేవా ఒక్కరోజు మంగళవారం స్థానిక అనంతపురం ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ విభాగాధిపతి డాక్టర్ నగరూరు రసూల్, వి.రమాదేవి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభాకర్ రాజుగారు ర్యాలీని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు రైల్వే స్టేషన్, బస్టాండ్ ఆవరణాలను శుభ్రం చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సైదా రమావత్ ఎన్ఎస్ఎస్ యూత్ ఆఫీసర్ రీజనల్ డైరెక్టర్ ఆఫ్ హైదరా బాద్, ఎస్కేయూ ఎన్ ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొ. మురళీధ ర్‌రావు, ఎస్కేయూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ పిఓసిఎం అనురాధ, ఎన్ఎస్ఎస్ఎల్ ఆదినారాయణరెడ్డి, అశోక్‌కుమార్ రైల్వే మేనేజ ర్ అనంతపురం కె.మూర్తి, అనంతపురం బస్టాండ్ మేనేజర్ నేషనల్ యూత్ అవార్డు భరత్, జీవన్ కుమార్, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్స్ సాంబ, అశోక్, అభి, శివ, మునిష్, నారాయణ స్వామి, లిఖిత, అంకిత రేణుక, కల్పన రుక్సానా, జ్యోతిర్మయి, దరాజ్, వెంకటేశ్వరమ్మ, శిరీష్ తదితర విద్యార్థిని విద్యార్థులు 200 మందిపైగా పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి సేవ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ఆగిన గుండెకు చేయూత

-మూడు లక్షల డబ్బును బాధితురాలు కుటుంబ సభ్యులకు అందించిన వైకుంఠం మధుకర్ చౌదరి

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

నగరంలోని 28వ డివిజన్ అశోక్‌నగర్‌లో గత నాలుగు నెలల కిందట చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక గుండెపోటుతో మరణించినటువంటి దేరంగుల వెంకటమ్మ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం ప్రభుత్వం అందించిన మూడు లక్షల రూపాయల డబ్బులు మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి కుమారుడు వైకుంఠం మధుకర్‌చౌదరి కుటుంబ సభ్యులకు అందజేశారు. గత నాలుగు నెలల క్రితమే వారి కుటుంబాన్ని మాజీ శాసనసభ్యులు వైకుంఠంప్రభాకర్‌చౌదరి పరామర్శించి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా యువ నాయ కుడు వైకుంఠం మధుకర్ చౌదరి మాట్లాడుతూ.. త్వరలో నారా భువనేశ్వరి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని, పార్టీ పరంగానే కాకుండా మా కుటుంబం కూడా అన్ని విధాలా కుటుంబ సభ్యులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగర అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, డివిజన్ ఇన్‌చార్జ్ రామాంజినేయులు, నారాయణస్వామి యాదవ్, పరమేష్, ఎస్టీ సెల్ నగరాధ్యక్షులు మనోహర్, రాప్తాడు రంగా, బొమ్మినేని శివ, గుండప్ప, వెంకటేషులు, సాయికృష్ణ , మల్లికార్జున, సాయి శంభోకర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ మార్పు యువతతోనే సాధ్యం

- రాష్ట్ర యువజన అధికారి రమావత్ సైదా

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సమాజ మార్పు యువతతోనే సాధ్యమని రాష్ట్ర యువజన అధికారి రమావత్ సైదా పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో పాపంపేటలో జరుగుతున్న ప్రత్యేక శిభిరానికి ఆయన మంగళవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. యువత తన ప్రతిభను సామరస్యాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవడానికి ఎన్ఎస్ఎస్ ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందన్నారు. కేవలం ఉన్నత విద్యలో అభ్యసనం మాత్రమే సరిపోదన్నారు. సామాజిక వికాసం రావాలంటే ప్రజలతో నేరుగా సంప్రదించాలని సూచించారు. ఎస్కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మురళీధరరావు మాట్లాడుతూ.. సామాజిక సమస్య లను అధ్యయనం చేయడానికి నాయకత్వ లక్షణాలను పొందించుకోవడానికి ఇంటి శిభిరాలు దోహదపడతాయని చెప్పారు. ఈ క్యాంపులో భాగంగా ఆర్థిక అక్షరాస్యతపై కెనరా బ్యాంకు కౌన్సిలర్ బ్రమరాంబ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీనివాసులు, ఎస్కేయూ అధికారి ఆదినారాయణరెడ్డి వాలెంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యో గుల సంఘం నూతన సంవ త్సరం 2024 డైరీని మంగళవారం రహదారి భవనాల శాఖ అనంతపు రం సర్కిల్ పర్యవేక్షణ ఇంజినీర్ ఓబిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ఎగ్జి క్యూటివ్ ఇంజినీర్ ప్రసా ద్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉ ద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపి కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు రాము నాయక్, జిల్లా మహిళ ఉపాధ్యక్ష రాలు సాంబ శివమ్మ, రహదారుల భవనాల శాఖ సంఘం జిల్లా అధ్యక్షులు జయరాం రెడ్డి, ఎపిజి ఈఎ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, అనంతపురం నగర అధ్యక్షులు రఫి, జిల్లా కార్యవర్గ సభ్యులు, సిటీ కార్యవర్గ సభ్యులు, వివిధ తాలూకా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

యువత మానవ వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత రంగాలలో స్థిర పడాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రూడ్‌సెట్ అనంతపురం, నెహ్రూ యువ కేంద్రం అనంత పురం, ప్రగతి పథం యూత్ అసోషియేషన్, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో యువ తకు మానవ వనరుల అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఇన్‌చార్జ్ జి.శ్రీనివాసులు, జాతీయ యువ అవార్డు గ్రహీత బిసాతి భరత్, రూడ్ సెల్ డైరెక్టర్ విజయలక్ష్మి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాతి జీవన్‌కుమార్, ఓ ప్రణతి, రుడ్ సెట్ శిక్షకులు ఉషారాణి రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె.జయమారుతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ జి.శ్రీనివాసులు, జాతీయ యువ అవార్డు గ్రహీత బిసాతి భరత్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోషియేషన్ కార్యదర్శి వై.పవన్, తేజస్విని, గణేష్, మహేంద్ర, యువతీ యువకులు పాల్గొన్నారు.

యువత మానవ వనరులను సద్వి నియో గం చేసుకొని ఉన్నత రంగాలలో స్థిర పడాలి

రక్తదాత ప్రాణదాత

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

అనంతపురం ప్రభుత్వ ఆసు పత్రిలో కమ్మదూరు మండలం అంజలి అనే పేషెంట్‌కు అత్యవస రంగా రక్తం కావాలని అనంత రెడ్ డ్రాప్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు కోరగా వెంటనే స్పం దించి ఎస్ శేఖర్‌నాయక్ 29వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది.

రక్త దానం చేస్తున్న ఎస్ శేఖర్ నాయక్

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

గత ఎన్నికల్లో మీకిచ్చిన మాట మేరకు నగరాన్ని అభివృద్ధి చేసి చూపించామని, రానున్న ఎన్నికల్లో మరోమారు వైసీపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రజలను కోరారు. నగరంలోని 17వ డివిజన్‌లో ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలోభాగంగా స్థానిక కార్పోరేటర్ నాగవినుతతో కలిసి ఇంటింటికీ వెళ్లి 56 నెలల వైసీపీ పాలనలో నగరంలో జరిగిన అభివృద్ధి నగర ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన ఆర్థిక లబ్దిని వివరించే బ్రోచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఎన్నికల కంటే ముందు ప్రతిపక్ష హోదాలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో భాగంగా నగరంలో పర్యటించినప్పుడు నగర ప్రజలు అనేక సమస్యలను నా దృష్టికి తీసుకొచ్చారన్నారు. అధికారంలోకి రాగానే ఆయా సమస్యలను పరిష్కరిస్తామని, నేనిచ్చిన మాటను విశ్వసిస్తూ తనను ఆశీర్వదించి గెలిపించారన్నారు. మీ నమ్మకాన్ని వ మ్ము చేయకుండా అధికార లోకి వచ్చినప్పటి నుంచి కోవి డ్ వంటి విపత్తు ఎదురైనా రూ.1045 కోట్ల వ్యయంతో నగరంలోని ప్రధాన రహదా రులతోపాటు అంతర్గత రోడ్లు, డ్రైనేజీలను అభవృద్ధి చేశామన్నారు.

మరోమారు ఇదే అభివృ ద్ధి, ఇదే సంక్షేమ పథకాలు కొనసా గాలంటే వైసీపీకి ఓటు వేసి ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో పలు వురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా డాక్టర్ రమణానాయక్

శింగనమల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షణ అధికారి, జనరల్ డాక్టర్ రమణనాయక్ బదిలీపై జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (మెడికల్ కాలేజీకి) అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేయడం జరిగిందని, నేడు అదే కాలేజీకి అసిస్టెంట్ ప్రొఫె సర్‌గా వెళ్లడం చాలా సంతోషంగాఉందన్నారు. సొంత జిల్లా అయినందున జిల్లా నలుమూలల నుంచి వచ్చే పేద ప్రజలకు వైద్యం అందించే అవకాశం వచ్చినందుకు చాలా గర్వంగా ఉందన్నారు.

డాక్టర్ రమణానాయక్

జగనన్న పాలవెల్లువతో పాలసేకరణ వేగవంతంచేయాలి.. ఎంపీపీ, జాయింట్ కలెక్టర్

అదికారులకు సూచనలు ఇస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్,ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

జగన్న పాలవెల్లువతో పాడిరైతుల నుండి పాలసేకరణ వేగవంతం చేయాలని ఎంపీపీ సునీత,జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ అన్నారు .మంగళవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామంలో జగన్న పాలవెల్లువ కార్యాలయా న్ని ప్రారంభించారు. ఈకార్యక్ర మంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ పాల వెల్లువ సేకరణతో వేగవం తంచేయాలని కోరారు. పాలుత్పత్తిదారులకు ప్రామాణికమైన ధరలు అంది ంచేలా చర్యలు చేపట్టాల న్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపీడిఓ శోభా రాణి,యుఓఆర్‌డి దామోదరమ్మ, వెటర్నరీ డాక్టర్ పెద్దన్న,కొర్రపాడు వైస్ సర్పంచు శ్రీనివాసురెడ్డి,వైసీపీ నాయకులు బుల్లే నారాయణస్వామి, రాధమనో హర్‌రెడ్డి,రైతులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సిపి విస్తృతస్థాయి సమావేశంలో శింగనమల వైసీపీ శ్రేణులు

పార్టీ శ్రేణులతో ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మేం సిద్ధం మా బూత్ సిద్ధం. .వైఎస్ఆర్ విస్తృత స్థాయి సమా వేశం కార్యక్రమానికి శింగ నమల వైసీపీ శ్రేణులు హాజరయ్యారు. మంగళవారం మంగళగిరిలోని సికె కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిం చిన విస్తృతస్థాయి సమావేశం లో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి నియోజక వర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులతో కలిసి మండల కన్వీనర్లు జెసి ఎస్ మండల ఇన్‌చార్జ్ ప్రధాన నాయకులు పార్టీ పరిశీలకులు హాజరయ్యారు.

పంటరుణాలను సకాలంలో రెన్యూవల్ చేసుకోండి సొసైటీ అధ్యక్షులు

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సింగిల్‌విండో కార్యాలయం (సొసైటీ) నందు రైతులు తీసుకున్న పంట రుణాలను సకాలంలో అనగా మార్చి 31లో వడ్డీలు చెల్లించి రెన్యూవల్ చేసుకుంటే ప్రభుత్వం నుండి వస్తున్న రాయితీలు వర్తిస్తాయని సొసైటీ అధ్యక్షులు గువ్వల పెద్దవెంకటరెడ్డి,సొసైటీ సీఇఓ ముస్తాఫా,ఎడిసీసీ గుత్తిరోడ్డు బ్రాంచుమేనేజర్ వారు,మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు తెలియజేశారు.

మత్స్యకారుల అభ్యున్నతికి తోడ్పాటును అందిస్తాం

- జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం సొసైటీ డైరెక్టర్‌గా రమావత్ రాజేష్‌నాయక్ ఎన్నిక

పామిడి, ఫిబ్రవరి 27 ప్రభాతార్త

మత్స్యకారుల అభ్యున్నతికి తోడ్పాటును అందిస్తామని టిడిపి పార్లమెంట్ కార్యదర్శి, జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం సొసైటీ డైరెక్టర్‌గా రమావత్ రాజేష్‌నాయక్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర ఆదేశాల మేరకు మత్స్యశాఖ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురంలో జరిగిన జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం సొసైటీ ఎన్నికల్లో డైరెక్టర్‌గా పామిడి మండలం పాళ్యంతండాకు చెందిన రమావత్ రాజేష్‌నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా రమావత్ రాజేష్‌నాయక్ మాట్లాడుతూ పెరుగుతున్న మత్స్యసంపదకు అనుగునంగా మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం సొసైటీ డైరెక్టర్‌గా ఎన్నికైన రమావత్ రాజేష్‌నాయక్‌కు ఆపార్టీ నాయకులు, మత్స్యశాఖ అధికారులు అభినందనలు తెలియజేశారు.

ధృవీకరణ పత్రాన్ని అందుకుంటున్న రమావత్ రాజేష్‌నాయక్

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

- ఎంపిడిఓ బివి.రమణ

మాట్లాడుతున్న ఎంపిడిఓ రమణ

శింగనమల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

వచ్చే నెల మార్చి 3వ తేదిన జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని ఎంపిడిఓ బివి. రమ ణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన మెడికల్ ఆఫీసర్ శంకర్ నా యక్, అంగన్‌వాడీ హెల్పర్లు, ఆశావ ర్కర్లు, వైద్య సిబ్బందికి నిర్వహి చిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొ న్నారు.

మత్స్యశాఖ సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా నగేష్ ఏకగ్రీవ ఎన్నిక

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం జిల్లా అధ్య క్షుడిగా ఎం.నగేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మత్స్య, సహకార సంఘం ఎన్నికల అధికారి ఫక్కిరయ్య, డిడి శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్య ంలో ఉమ్మడి అనంతపురం జిల్లా మత్స్యసహకార సంఘం ఎన్నికలు అనంత పురంలోని మత్స్యశాఖ కార్యాలయంలో మంగళవారం ప్రశాంతంగా ముగిశయి. జిల్లా అధ్యక్షుడిగా ఎం.నగేష్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా వెంకట నారాయణ తోపాటు 11 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న మత్స్య సహకార సంఘం సభ్యుల అభివృద్ధి కొరకు బాధ్యతగా పనిచేస్తానని చెప్పారు. ప్రభుత్వం నుంచి మత్స్య కారులకు రావాల్సిన సంక్షేమ పథకాలు ఇతర అంశాలను అందించడానికి బాధ్యతగా కృషి చేస్తా నని తెలిపారు. తనను ఎన్నుకున్న మత్స్య సహకార సభ్యులకు, ఎన్నికకు సహకరించిన మత్స్యశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

నియామక పత్రాన్ని అందుకుంటున్న నగేష్

ఘనంగా ప్రజాపోరుయాత్ర-2

కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

నార్పల రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రాష్ట్ర బిజెపి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపోరయాత్ర-2లో భాగంగా మం గళవారం నార్పల మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ మన దేశంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వివరిస్తూ ప్రధాని నరేంద్రమోడి అధికారం చేపట్టిన పదేళ్లలో మన దేశం ఎంతో ప్రగతి పథంలో ముందుకు దూసుకెళుతోందన్నారు. రాష్ట్రంలో కూడా విభజన హామీలు అన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ మన రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఆవాస్ యోజన కింద పేదలకు మన రాష్ట్రంలో 23 లక్షల ఇళ్లు, ఈ ఏడాది మార్చి చివరికి దేశంలో 4 కోట్ల ఇళ్ల నిర్మాణం దిశగా పనిచేస్తోందన్నారు. కిసాన్ సమ్మాన్నిధి కింద ప్రతి రైతుకు 6 వేల రూపాయలు, జన్‌ధన్ కింద ప్రతి వ్యక్తికి జీరో అకౌంట్లు, గర్భవతులకు 6 వేల రూపాయలు, 500 ఏళ్ల కల రామాలయం నిర్మాణం, 370 ఆర్టికల్ తెచ్చి కాశ్మీర్ భూభాగాన్ని మన దేశంలో కలపడం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు ప్రధాని నరేంద్రమోడి చేపట్టారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి మోర్చా ఉపాధ్యక్షులు సాకే శివశంకర్, రాష్ట్ర ఎస్‌సి మోర్చా కార్యవర్గసభ్యులు మిట్ట రాజా, శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివావాసులరెడ్డి, నార్పల మండల అధ్యక్షులు కాశీవిశ్వనాథఆచారి, మండల ఎస్‌సి మోర్చా అధ్యక్షులు జంగం అయ్యప్ప, మండల ఓబిసి మోర్చా అధ్యక్షులు చాకలి రమేష్, కార్యకర్తలు గూగూడు నాగరాజు, అంకాలు, చిన్నస్వామి, గంటా ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

.శింగనమల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రానున్న సాధారణ ఎన్నికలకు ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి వెన్నెల శీను పేర్కొ న్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఆయన అఖిల పక్ష పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలందరూ ఓటరు జాబితాను క్షుణ్ణంగా చూసి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిశీలి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిటి రామకృష్ణ, ఉదయ్‌కుమార్, టిడిపి నేతలు పసుపుల హనుమంతరెడ్డి, సి.వెంకటేష్, బోయ సత్యనారాయణ, సీపీఐ నేత చెన్నప్ప యాదవ ; మధుయాదవ్, నేసే మధు, సిపిఎం పార్టీ ఓ.నల్లప్ప, శంకర్, రాముడు, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నియోజకవర్గ ఎన్నికల అధికారి వెన్నెల శీను

అట్టహాసంగా జగనన్న పాలవెల్లువ కార్యక్రమం ప్రారంభం

పాలసేకరణను వేగవంతంగా చేపట్టాలి,ఎంపిడిఓ వై.పుల్లయ్య,హౌసింగ్ డిఈఈ రామ్మూర్తి,ఏపిఎం శివకుమార్ రెడ్డి.

రాచానపల్లిలో జగనన్న పాల వెల్లువను పరిశీలిస్తున్న అధికారులు,నాయకులు

పూలకుంటలోజగనన్న పాల వెల్లువను పరిశీలిస్తున్న హౌసింగ్ డిఈఈ రామ్మూర్తి

అనంతపురం రూరల్,ఫిబ్రవరి27ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జగనన్న పాలవెల్లువ కార్యక్రమం కింద మంగళవారం బిఎంసియులలో పాలసేకరణ ప్రారంభించడం జరిగిందని ఎంపిడిఓ వై.పుల్లయ్య,హౌసింగ్ డిఈఈ రామ్మూర్తి, ఏపిఎం శివకుమార్‌రెడ్డి తెలిపారు. రూరల్‌లోని గ్రామాల్లో జగనన్న పాలవెలువ కింద పాలసేకరణను వారు పరిశీలించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువ కింద పాలసేకరణను వేగవంతంగా చేపట్టాలన్నారు. పాల ఉత్పత్తిదారులకు ప్రామాణికమైన ధరలు అందించడం జరుగుతుందన్నారు. అనంత రూరల్‌లో బిఎంసియుల ద్వారా పాలసేకరణ ప్రారంభించి మండల వ్యాప్తంగా 1691 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 89 మంది రైతుల నుంచి 453 లీటర్లు పాలు సేకరించడం జరిగిం దన్నారు. పాలసేకరణలో ఎలాంటీ ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.ప్రతి రోజు ఆమూల్ ద్వారా గ్రామాల్లో ఉదయం, సాయంత్రం పాలసేకరణ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు,సర్పంచులు,రాచానపల్లి ఎంపిటిసి గౌస్, నాయకులు రామ్మో హన్, బాలకృష్ణ,రామాంజినేయులు,పంచాయితీ కార్యదర్శులు రామకృష్ణ, ముత్యా లరెడ